## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



అల్వాల్ లయోల కళాశాలలో డీఆర్సీ సెంటర్‌లో అధికారులకు పలు సూచనలు ఇస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేందర్‌రెడ్డి

కుత్బుల్లాపూర్,నవంబర్28: 30న జరిగే ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ సెంటర్‌లలో అన్నీ రకాల ఏర్పాట్లు పూర్తి చేసి ప్రతిష్టాత్మకంగా ప్రక్రియను చేపట్టాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల నిర్వాహణ కోసం అల్వాల్‌లోని లయోల కళాశాలలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ సెంటర్‌ను సందర్శించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికలకు కావాల్సిన మెటీరియల్స్‌ను పంపిణిలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులుతో పాటు ఏఆర్ఓలు, సిబ్బంది ఉన్నారు.

## 1న మహిళా జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

దుండిగల్,నవంబర్28: మేడ్చల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1న బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో ఉదయం 10 గంటలకు సీనియర్ మహిళా జిల్లా జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ కాసాని వీరేశ్‌ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్లతో డిసెంబర్ 4 నుంచి 7 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల సీనియర్ కబడ్డీ జట్ల మహిళా క్రీడాకారులు 7396749998 నంబర్‌కు ఫోన్ చేసి మరిన్ని వివరాలను పొందాలని కోరారు.

## మేరీ కోమ్‌కు సంకల్ప్ సంజీవని పురస్కార్ అవార్డు




అవార్డును అందుకుంటున్న మేరీకోమ్

కొండాపూర్, నవంబర్ 28 : సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంకల్ప్ దివాస్‌లో భాగంగా అందించే 'సంకల్ప్ సంజీవని పురస్కార్ అవార్డు'ను 2023 సంవత్సరానికి ప్రముఖ బాక్సింగ్ క్రీడాకారిణి, ఒలంపిక్ విజేత మేరీ కోమ్‌కు అందజేశారు. మంగళవారం మాదాపూర్‌లోని శిల్పారామం సంప్రదాయ వేదికలో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గరెథ్ వైన్ ఓయిన్ ముఖ్య అతిథిగా హాజరై మేరీ కోమ్‌కు అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సుచిర్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై కిరణ్ పాల్గొన్నారు.

By order of Court
**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CUM VIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT:: ATHIVELLI**
**O.S. NO 640 OF 2023**
Between
Kolluri Rajender ...Plaintiff
AND
The Tahsildhar Dundigal - Gandimaisamma Mandal All concerned ...Defendants No.1-2
**To,**
All concerned
Sirs/Madam
Kindly take notice that Kolluri Rajender S/o. Kolluri Ramu has filed the declaration suit in the above mention court to declare himself as Legal heir of Kolluri Krishna Veni, W/o. K. Ramu who died on 07/03/2022 and the said matter is posted on 04/12/2023 for any objections, declaring them as legal heirs before the above referred Court. Hence, you are required to be present on 04/12/2023 at 10.30 am in the above referred matter, failing which the matter shall be decided exparte.
Sd/- **PRAVEEN DUBEY,** Advocate
Office: Shop No. 6, Siri Towers, Behind Indian Oil Petrol Pump, IDPL Colony 'X' Roads, Balanagar, Hyderabad-500 037. T.S. **Cell:9849297139**

**By order of Court**
**IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE CUM X ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT:: ATHIVELLI**
**O.S. NO 658 OF 2023**
Between
Gadiraju Dhanalakshmi & Others ...Plaintiffs
AND
The Tahsildhar Quthubullapur Mandal
All concerned ...Defendants No.1 - 2
To,
All concerned
Sirs/Madam
Kindly take notice that Gadiraju Dhanalakshmi, W/o. Gadiraju Suresh has filed the declaration suit in the above mention court to declare herself and others as Legal heir of Gadiraju Suresh, S/o. Gadiraju Surparaju who died on 08/06/2023 and the said matter is posted on 18/12/2023 for any objections, declaring them as legal heirs before the above referred Court. Hence, you are required to be present on 18/12/2023 at 10.30 am in the above referred matter, failing which the matter shall be decided exparte.
Sd/- **PRAVEEN DUBEY,** Advocate
Office: Shop No. 6, Siri Towers, Behind Indian Oil Petrol Pump, IDPL Colony 'X' Roads, Balanagar, Hyderabad-500 037. T.S. **Cell:9849297139**

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కుత్బుల్లాపూర్, నవంబర్28: గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ధర్మేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాయాంజల్‌లోని చెన్నారెడ్డి చెరువు సమీపంలో పొదల్లో సుమారు 25 నుంచి 30 ఏండ్ల యువకుడి మృతదేహం ఉందని వచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి 25 నుంచి 30 ఏండ్ల వయస్సు ఉంటుందని, బ్లూకలర్ షర్ట్, గ్రే కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు 8712568129, 8790477718 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్




సుభాష్‌గర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

దుండిగల్, నవంబర్28: గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి తనను ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్, సూభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రినగర్, కృష్ణాలేనగర్‌లేఅవుట్, సుభాశ్‌నగర్ లాస్ట్‌బస్టాప్, ఇబ్రహీం లే అవుట్, గణేశ్ గ్రౌండ్స్, సుభాశ్‌నగర్ ఫేజ్-1, కుత్బుల్లాపూర్ మెయిన్‌రోడ్డు, భాగ్యలక్ష్మినగర్, కృష్ణమూర్తినగర్, జేకే నగర్‌లల్లో ఎమ్మెల్యే వివేకానంద్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన అనంతరం గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో రూ.6వేలకోట్ల పై చిలుకు నిధులతో నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలల్లో తాగునీరు, భూగర్భడ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, వరదరనీటి కాలువల నిర్మాణం వంటి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించినట్లు ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నానని తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, నిత్యం నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడుతున్న తనను ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ముచ్చటగా మూడోసారి ఓటు వేసి హ్యాట్రిక్ విజయం అందిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తానన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల ముందుకు వచ్చే నేతలు, పార్టీలను నమ్మొద్దని సూచించారు. విపక్షనేతల మాయమాటలు నమ్మి వారికి ఓటు వేస్తే ఐదేండ్ల పాటు గోసపడాల్సి వస్తుందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రాష్ట్రఅభివృద్ధికి కృషిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని కోరారు. ఈవీఎంలో మూడో నంబర్‌లో ఉన్న కారుగుర్తుపై ఓటు వేసి అఖండమెజార్టీని కట్టబెట్టాలన్నారు. కాగా ఎమ్మెల్యే నిర్వహించిన ప్రచారానికి విశేషస్పందన లభించింది.

**బీఆర్ఎస్‌లో చేరిన యువకులు..**

గాజులరామారం (సర్కిల్)డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌కు చెందిన మామి, జాహంగీర్ ఆధ్వర్యంలో సుమారు 50మంది యువకులు ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాను కప్పిన ఎమ్మెల్యే యువకులను బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం అభివృద్ధిలో యువకులదే కీలకపాత్ర అన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఎండీ ఇస్మాయిల్, సయ్యద్‌మునావర్, సయ్యద్ అఫ్జోర్, ఇర్ఫాన్, సల్మాన్, అన్వర్,సుల్తాన్, యూసుఫ్, ఇమ్రాన్, కుదుస్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కైసర్‌నగర్ యువకులు

# బీఆర్ఎస్‌ని గెలిపిద్దాం..అభివృద్ధికి అండగా నిలుద్దాం

- **చివరిరోజు ర్యాలీ, ప్రచారాలతో హోరెత్తించిన బీఆర్ఎస్ శ్రేణులు**
- **కారు గుర్తుపై ఓటు వేసి వివేకానంద్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని అభ్యర్థన**



నిజాంపేట్‌లో సోమవారం రాత్రి పాదయాత్ర చేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ శ్రేణులు

దుండిగల్,నవంబర్28: ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా మారిన బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించుకుని, కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉందామని పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీన జరుగనున్న సాధారణ ఎన్నికల ప్రచారానికి మంగళవారం చివరిరోజు కావడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్‌ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్‌కు ఓటు వేసి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని సీఎం కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. పనిచేసే నాయకుడికి అండగా నిలిచి హ్యాట్రిక్ విజయం అందిద్దామన్నారు. ఓటు వేసే సమయంలో ఆగమాగం కాకుండా ఈవీఎంలోని మూడో నంబర్‌లో ఉన్న కేపీ.వివేకానంద్ కారుగుర్తుపై ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ఈ తొమ్మిదేండ్ల కాలంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిల్ల పరిధిలోని వివిధ డివిజన్‌లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల్లో సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల ప్రచారం కొనసాగింది.



మల్లంపేట్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ



చింతల్ దుర్గానగర్‌లో కార్పొరేటర్ రషీదా ప్రచారం



దుండిగల్ మున్సిపాలిటీ, డీ.పోచంపల్లిలో కౌన్సిలర్ మహేందర్‌యాదవ్ ప్రచారం



బహదూర్‌పల్లిలో కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



బౌరంపేట్‌లో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు ప్రకటిస్తున్న జామియాత్-ఉలామా-హింద్ సంస్థ